


దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 161 శనివారం 14-06-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..

## ఇరాన్‌పై ఇజ్రాయెల్
# భీకర దాడులు

- 100 సైనిక, అణు, క్షిపణి స్థావరాలే లక్ష్యం
- 200 యుద్ధవిమానాలతో తెల్లవారుజామున దాడి
- 330 బాంబులు, క్షిపణులు కురిపించిన ఇజ్రాయెల్
- ఆర్మీ చీఫ్, ఐఆర్‌జీసీ చీఫ్ సహా నలుగురు సైనిక జనరళ్లు, ఆరుగురు అణు శాస్త్రవేత్తల మృతి
- నతాంజ్ యురేనియం శుద్ధి కేంద్రం ధ్వంసం
- కలిసికట్టుగా ఇజ్రాయెల్ సైన్యం, మొసాద్ ఆపరేషన్
- ఇరాన్‌లోకి డ్రోన్లు, ఆయుధాలు అక్రమంగా చేరవేత
- 'ట్రూ ప్రామిస్ 3' పేరుతో ఇరాన్ ఎదురుదాడి
- ఇజ్రాయెల్‌పైకి వందలాది క్షిపణులు, రాకెట్లు



**టెల్ అవీవ్, టెహ్రాన్, జూన్ 13:** ఇరాన్‌లోని అణు, సైనిక స్థావరాలు, క్షిపణి కేంద్రాలే లక్ష్యంగా... శుక్రవారం ఆ దేశంపై ఇజ్రాయెల్ తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. భారత కాలమానం ప్రకారం శుక్రవారం తెల్లవారుజామున 5.30 గంటల సమయంలో (టెహ్రాన్ స్థానిక కాలమానం ప్రకారం తెల్లవారుజామున 3.30 గంటల సమయంలో).. ఇజ్రాయెల్ వాయుసేనకు చెందిన 200కు పైగా యుద్ధవిమానాలు భీకర దాడులకు దిగాయి. 'ఆపరేషన్ రైజింగ్ లయన్' పేరుతో దశలవారీగా జరిపిన ఈ దాడుల్లో భాగంగా.. ఇరాన్ అణు శుద్ధి కర్మాగారాల్లో అత్యంత ప్రధానమైన నతాంజ్ న్యూక్లియర్ ఎన్‌రిచ్‌మెంట్ ఫెసిలిటీ, డజన్ల కొద్దీ రేడార్ కేంద్రాలు, సర్ఫేస-టు-ఎయిర్ మిసైల్ లాంచర్లు సహా వివిధ నగరాల్లోని 100 లక్ష్యాలపై 330కు పైగా బాంబులు, క్షిపణులను ప్రయోగించాయి. ఈ దాడుల్లో ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్ కోర్ చీఫ్ హొస్సేన్ సలామీ, ఆర్మీ చీఫ్ మొహమ్మద్ బాఘేరీ సహా నలుగురు సైనిక జనరళ్లు, కనీసం ఆరుగురు అణు శాస్త్రవేత్తలు, ఒక ప్రముఖ రాజకీయ నాయకుడు మరణించారు. 'ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్' ఎయిర్‌ఫోర్స్ విభాగానికి చెందిన అగ్రనాయకత్వం సమావేశమైన ఒక అండర్‌గ్రౌండ్ కమాండ్ సెంటర్‌పై తమ యుద్ధవిమానాలు చేసిన దాడిలో పలువురు అధికారులు చనిపోయినట్టు ఇజ్రాయెల్ రక్షణ శాఖ అధికారులు తెలిపారు. కాగా.. శుక్రవారం రాత్రి సమయంలో కూడా ఇరాన్‌లోని ఫోర్డో అణు శుద్ధి కేంద్రం వద్ద రెండు పేలుళ్లు జరిగినట్టు సమాచారం. ఇరాక్‌తో యుద్ధం తర్వాత.. ఇరాన్‌పై జరిగిన అతిపెద్ద దాడులు ఇవే. నిజానికి ఇజ్రాయెల్ దాడుల ముప్పును ముందే ఊహించి.. నతాంజ్‌లోని తన యురేనియం శుద్ధి కర్మాగారాన్ని ఇరాన్ భూమికి 22 మీటర్ల లోతున, 2.5 మీటర్ల మందం ఉండే కాంక్రీట్ గోడలతో నిర్మించింది. అయినా ఇజ్రాయెల్ దాన్ని బంకర్ బస్టర్ బాంబులతో బద్దలుగొట్టింది. తమ దాడుల్లో ఆ కేంద్రం దెబ్బతిన్నట్టు ఇజ్రాయెల్ సైన్యం ఒక ప్రకటన ద్వారా తెలిపింది. ఇరాన్ అణు ఇంధన సంస్థ కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించింది. అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ కూడా.. నతాంజ్ (ఇరాన్)లోని అణు శుద్ధి కర్మాగారంపై ఇజ్రాయెల్ దాడిని ధ్రువీకరించింది. అక్కడ అణుధార్మికత స్థాయులను నిశితంగా పరిశీలిస్తున్నట్టు వెల్లడించింది. ఇక.. తమ దేశంలోని పౌర ప్రాంతాలపై ఇజ్రాయెల్ జరిపిన దాడులకు ప్రతీకారం తప్పదని ఇరాన్ హెచ్చరించింది. రక్తపు మరకలు అంటిన చేతులతో ఇజ్రాయెల్ ఈ నేరానికి పాల్పడిందని ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా.. తాము చేసిన దాడులకు ప్రతిగా ఇరాన్ 100 డ్రోన్లను ప్రయోగించిందని... వాటిని తమ గగనతలానికి ఆవలే అడ్డుకుని కూల్చేశామని ఇజ్రాయెల్ ప్రకటించింది. అయితే ఆ ప్రకటనను ఇరాన్ తీవ్రంగా ఖండించింది. తాము ఎలాంటి డ్రోన్లనూ ప్రయోగించలేదని.. త్వరలోనే ప్రతీకార దాడి చేస్తామని స్పష్టం చేసింది. ఇక.. ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడిని పలు దేశాలు ఖండించాయి. ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల నేతలు సంయమనం పాటించాల్సిందిగా ఇరు దేశాలకూ సూచించారు. ఇరాన్ అండతో పనిచేసే లెబనీస్ మిలిటెంట్ గ్రూపు హెజ్బొల్లా కూడా.. ఇజ్రాయెల్ దాడులను తీవ్రంగా ఖండించింది. ఈ దాడుల్లో చనిపోయినవారికి సానుభూతి తెలిపింది.

### ఫార్ములా ఈ నోటీసుల పేరిట జోకర్‌లా
# సీఎం రేవంత్ నాటకాలు

దమ్ముంటే లైడిటెక్టర్ పరీక్షకు రావాలి: కేటీఆర్



**హైదరాబాద్/హైదరాబాద్ సిటీ, జూన్ 13:** పరిపాలన చేతకాని సీఎం రేవంత్‌రెడ్డి ఫార్ములా ఈ నోటీసుల పేరిట జోకర్‌లా నాటకాలాడుతున్నారని, హామీలు అమలు చేయలేక ప్రజలదృష్టిని మళ్లించేందుకే పూటకోవిధంగా కుట్రలు చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్‌ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఫార్ములా ఈ రేసు కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం హెచ్ఎండీఏ అధికారిక బ్యాంకు ఖాతా నుంచి పారదర్శకంగా పంపిన రూ.44 కోట్లు ఇప్పటికీ ఫార్ములా ఈ సంస్థ ఖాతాలోనే ఉన్నాయని పేర్కొన్నారు. తనకు ఎన్నిసార్లు నోటీసులు ఇచ్చినా, విచారణ పేరుతో సాగదీసినా ప్రయోజనం లేదన్నారు.. పదేళ్లకిందట నోటుకు ఓటు కుంభకోణంలో నోట్లకట్టలున్న నల్లబ్యాగుతో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డ రేవంత్‌రెడ్డి కేసుకూడా ఇదే ఏసీబీ పరిధిలో పెండింగ్‌లో ఉందన్న విషయం గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. ఇద్దరిపైకూడా ఏసీబీ కేసులున్న నేపథ్యంలో.. తామిద్దరిలో దోషులెవరో, నిర్దోషులెవరో తేల్చేందుకు సిట్టింగ్ జడ్జి సమక్షంలో టీవీ లైవ్‌లో లై డిటెక్టర్ పరీక్షకు తనతోపాటు దమ్ముంటే రేవంత్‌రెడ్డి కూడా సిద్ధం వాలని సవాల్ విసిరారు. తాజాగా ఏసీబీ నోటీసు వచ్చిందన్న కేటీఆర్.. సోమవారం ఉదయం 10 గంటలకు ఏసీబీ విచారణకు హాజరై అన్నివిధాలుగా సహకరిస్తానన్నారు. చిల్లర చేష్టలతో కక్షపూరిత రాజకీయాలు చేస్తున్న దద్దమ్మ రేంత్‌రెడ్డిని, అసమర్థ కాంగ్రెసను వదిలిపెట్టేదిలేదని, వెంటాడుతూనే ఉంటామని ఆయన హెచ్చరించారు. యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని శుక్రవారం కేటీఆర్ పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం మెరుగ్గానే ఉందని, సర్జరీ తర్వాత కోలుకుంటున్నట్లు పల్లా ఆయనకు వివరించారు.

## ఈ వినాశనం
# బాధాకరం

బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తాం: నరేంద్ర మోదీ

అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమానం కూలిన ప్రాంతాన్ని పరిశీలించిన ప్రధాని



**అహ్మదాబాద్, జూన్ 13:** విమాన ప్రమాద స్థలంలో జరిగిన వినాశనం బాధాకరమని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఈ విషాద ఘటనలో తమవారిని కోల్పోయిన బాధితులకు అండగా నిలుస్తామని చెప్పారు. అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమానం కూలిపోయిన ప్రాంతాన్ని ప్రధాని శుక్రవారం పరిశీలించారు. పౌర విమానయాన మంత్రి కింజారపు రామ్మోహన్‌నాయుడు, గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, ఆ రాష్ట్ర హోం మంత్రి హర్ష్ సంఘవిలతో కలిసి ఘటనా స్థలానికి వెళ్లారు. సుమారు 20 నిమిషాలు అక్కడే ఉండి.. ప్రమాద స్థలంలో పరిస్థితి, సహాయక చర్యల వివరాలను తెలుసుకున్నారు. బీజే వైద్య కళాశాల హాస్టల్ భవనంలోకి విమానం దూసుకెళ్లిన తీరును అధికారులు వారికి తెలిపారు. అనంతరం మోదీ నగరంలోని ప్రభు త్వ ఆస్పత్రికి వెళ్లారు. విమాన ప్రయాణికుల్లో ప్రాణాలతో బయటపడిన ఏకైక వ్యక్తి విశ్వాస్ కుమార్ రమేశ్‌ను, విమానం కూలిన భవనంలో గాయపడి చికిత్స పొందుతున్న 25మంది మెడికోలు, ఇతరులను పరామర్శించారు. వారికి అందుతున్న చికిత్స వివరాలపై ఆరా తీశారు. తర్వాత అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టు సమీపంలోని గుజరాత్ సెయిల్ కార్యాలయంలో ఆ రాష్ట్ర అధికారులు, పౌర విమానయాన అధికారులతో ప్రమాద ఘటనపై సమీక్షించారు. సహాయక చర్యల తీరు, మృతదేహాల గుర్తింపు వంటి అంశాలపై ఆరా తీశారు. బాధిత కుటుంబాలకు తగు సహాయసహకారాలు అందించాలని ఆదేశించారు. తర్వాత ప్రధాని ఎక్స్‌లో పోస్టు పెట్టారు. “అహ్మదాబాద్‌లో విమానం కూలిన ప్రాంతాన్ని పరిశీలించాను. అక్కడ జరిగిన వినాశనం బాధాకరం. సహాయక చర్యలుచేపట్టిన అధికారులు, బృందాలతో సమావేశమై పరిస్థితిని తెలుసుకున్నాను. ఈ విషాదకర ఘటనలో తమవారిని కోల్పోయిన బాధితులకు తోడుగా నిలుస్తాం”అని పేర్కొన్నారు.

### విజయ్‌భాయ్ ఇకలేరని నమ్మలేకపోతున్నా..

విమాన ప్రమాదంలో కన్నుమూసిన గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపాణీ కుటుంబసభ్యులను ప్రధాని మోదీ పరామర్శించారు. అహ్మదాబాద్‌లోని విజయ్ రూపాణీ నివాసానికి వెళ్లి.. ఆయన భార్య అంజలి, ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చారు. “విజయ్ భాయ్‌తో ఎన్నో ఏళ్లుగా కలిసి పనిచేశాను. గుజరాత్ అభివృద్ధి కోసం ఆయన ఎంతో కృషి చేశారు. ఆయన ఇక లేరన్న విషయాన్ని నేను నమ్మలేకపోతున్నాను” అని ప్రధాని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. విమానం కుప్పకూలిన ఘటనలో మరణించిన వారి కుటుంబసభ్యులు, బంధువుల కోసం ఎయిరిండియా శుక్రవారం 4 సహాయక కేంద్రాలను ఏర్పా టు చేసింది. అహ్మదాబాద్, ముంబై, ఢిల్లీ, లండన్‌లోని గట్విక్ ఎయిర్‌పోర్టులలో ఈ సహాయక కేంద్రాలను ఏర్పాటు చేశామని... మృతుల కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు అహ్మదాబాద్‌కు చేరుకునేందుకు అవసరమైన సహకారం అందిస్తాయని ప్రకటించింది.

# ఛీ.. ఛీ బ్యూరోక్రాట్స్

- కెసిఆర్ బాపూ పై కొందరి ప్రేమ అపురూపం -మతలబు ఏమిటో!
- కాళేశ్వరం ప్రాజెక్టులో పని చేసిన సామాన్య ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నూనె శ్రీధర్ ఇంట్లో ఏసీబీ సోదాలు
- భారీగా దొరికిన బంగారం, ప్లాటినం ఆభరణాలు 19 ఓపెన్ ప్లాట్స్
- 16ఎకురాల వ్యవసాయ భూమి, అనేకమైన కమర్షియల్ బిల్డింగులు
- కాళేశ్వరం అవినీతి, ఇ-కార్ రేస్, మిషన్ భగీరద,ఫోన్ ట్యాపింగ్, అవినీతి ప్రక్షాలన వైపు ప్రభుత్వ అడుగులు
- సుద్దపూస అనిచెబితే వాస్తవం దాగుద్దా! - చట్టం తనపని తాను చేస్తోంది
- దేశం లో అవినీతి స్కాం జైలుకు పోయినోళ్లతో కెసిఆర్ ఫ్యామిలీని పోలిస్తే వాళ్ళు ఆణువంత కూడా కాదు
- జనం ఫాలోయింగ్ ఒక ప్రాపగండా కోసమే అంటున్న విశ్లేషకులు

4 లో..



“ఆ చల్లని సముద్ర గర్భం దాగిన బడ బానలమేంతో ఆ నల్లని ఆకాశంలో కానరాని భాస్కరులు ఎందరో! భూగోళం పుట్టుక కోసం రాలిన సుర గోళాలెన్నో,ఒకరాజును గెలిపించుట కై రాలిన నరకంఠాలెన్నో... దాశరధి గీతం దాని ప్రశస్త్యం దాని అర్థాన్ని తెలుసుకున్నప్పుడు ఆరు దశాబ్దాలుగా సాగిన తెలంగాణ ఉద్యమము, తొలి దశ తెలంగాణ ఉద్యమం లో నేల రాలిన 360మంది అమరవీరులు మలిదశ ఉద్యమం లో ఆత్మ బలిదానాలు,ఉరి తాళ్లకు వేలాడి, రైళ్లకు ఎదురుపోయి, పురుగులమందు, మంటల్లో మాడిపోయి సుమారు 14వందలమంది అమరులు అయ్యారు అనన్య త్యాగాల నుండి వచ్చిన ప్రత్యేక రాష్ట్ర పరిపాలన లో మొదటి ముఖ్యమంత్రి కెసిఆర్ (రాజు), ఆయనను గెలిపించిన ఉద్యమశ్రేణులు, ఉద్యమ అనుచరులు, బుద్ది జీవులు విశ్లేషకులను ఒక్కొక్కరిని దులిపేసుకున్నారు, పదేళ్లగా తాం అంటే తందానా అనే నాయకులు, జనాన్ని కూడ గట్టి స్వరాష్ట్ర పాలన మొత్తం సర్వం మాయ, సకలంమాయ మాహానగరం లో మాయగాడిలా అన్ని వ్యవస్థ లను బ్రష్టు పట్టించి 7లక్షల కోట్లు అప్పుల కుప్పను చేసాడు, కాలేశ్వరం అవినీతి విచారణ ఘోష్ కమిషన్ ముందుకు రావడానికి. తెలంగాణ నాలుమూలల నుండి జనాన్ని తోలుకొనిరావడం, జయ జయహెూ ఆదినాయకా! నినాదాల నడుమ ఘోష్ కమిషన్ ముందు సినిమాను చూసిన విశ్లేషకులు పరిశీలకులు నివ్వెర పోయారని, విమర్శలు వెళ్ళు వెత్తాయి కెసిఆర్ అండ్ ఫ్యామిలీ ఎన్ని ప్రయత్నాలు చేసిన పరిణామాన్ని, వాస్తవాన్ని బంధించలేరు. కనుక ప్రభుత్వం నిజాలు నెగ్గు తేల్చే ప్రయత్నంలో ముందడుగు వేస్తేనే దాని భవిష్యత్తు నల్లేరు నడకే. అనే టాక్ నడుస్తోంది”



## ముత్తారపు కట్ట మండల ప్రజా పరిషత్ పాఠశాలలో

# ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణీ



**తొలిసమయం, ఇల్లందు.జూన్, 13.** 2025-2026 విద్యా సంవత్సరంలో బడిబాటలో భాగంగా ఎం పి పి ఎస్ ముత్తారపుకట్ట పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ(ఎ ఎ పి సి) మరియు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం(పి టి ఎం) నిర్వహించడం జరిగింది. విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు ఇవ్వనైనది. గత విద్యా సంవత్సరంలో 5వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు టీసీ లు ఇచ్చాము. 50 చిల్డ్రన్ పిల్లలను 1వ తరగతిలో చేర్చుకోవడం జరిగింది. తల్లిదండ్రుల సమావేశంలో ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో పిల్లల్లో సాధించాల్సిన విద్యా ప్రమాణాలు, పాఠశాల అభివృద్ధి ప్రణాళికలు, మౌలిక వసతులు ఏర్పాటు, స్వచ్ఛంద ఉపాధ్యాయురాలు నియామకం, ఇంటి వద్ద రీడింగ్ కార్నర్ ఏర్పాటు చేసి ప్రతిరోజూ స్టడీ అవర్ లో కూర్చోబెట్టి ఇంటి వద్ద చదివించడం, విద్యార్థులను ప్రతిరోజూ బడికి పంపడం ద్వారా హాజరు శాతం పెంచడం, పిల్లలు ఆరోగ్యంగా ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవడం, పాఠశాలలో విద్యార్థుల నమోదు పెరిగేలా చర్యలు తీసుకోవడం వంటి తదితర అంశాలు ఎజెండాలో చేర్చి తల్లి దండ్రులు ఎ ఎ పి సి సభ్యులతో చర్చించి తీర్మానం చేయనైనది. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎం కబ్బాకుల రవి, ఉపాధ్యాయులు అరె%శీ% రవికుమార్, ప్రత్యూష, మాజీ సర్పంచ్ మంకిడి కృష్ణ, తల్లిదండ్రులు, ఎ ఎ పి సి సభ్యులు పాల్గొన్నారు

# సామూహిక అక్షరాభ్యాసం

### మండల విద్యాధికారి శ్రీదేవి - మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కిషన్ నాయక్

**తొలి సమయం దంతాలపల్లి జూన్ 13** దంతాలపల్లి మండలం పెద్ద ముప్పారం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్ నాయక్ అధ్యక్షతన ఈరోజు బడిబాట కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల విద్యాశాఖ అధికారి ఎం శ్రీదేవి సామూహిక విద్యాభ్యాసాన్ని ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. అనంతరం పాఠశాల తరగతి గదులను పరిశీలించడం జరిగినది. పాఠశాల వచ్చే విద్యార్థిని విద్యార్థులకు అందరూ చాలా కష్టపడి చదువు చెప్పాలని అదేవిధంగా ఈ సంవత్సరం ఎన్రోల్మెంట్ ఎక్కువగా చేయాలి ఊరు మొత్తం తిరిగి బడి ఈడు గల పిల్లలను పాఠశాలలో వచ్చేటట్టు



ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయ ఉద్దేశించి మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ధరావతు కిషన్ నాయక్ సీనియర్ ఉపాధ్యాయులు ఎండి యాకూబ్ పాషా, ఐలోని రమేష్, కూరపాటి ఆంజనేయులు, తాటిమల్ల మల్లికార్జున్, గుడిశాల నగేష్ మహంకాళి రమేష్, సుమతి తదితరులు పాల్గొన్నారు.

# రైతు ముగింట్లో శాస్త్రవేత్తలు





**అశ్వరావుపేట ఆర్సి జూన్ 13:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గంప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని వ్యవసాయ కళాశాల అశ్వరావు పే ట శాస్త్రవేత్తల బృందం డా. పి.నీలిమ మరియు శ్రీ కే కోటేశ్వర్ ములక లపల్లి మండలంలోని జగన్నాధపు రం గ్రామం లోని రైతు వేదికలో రై తు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం ముగింపు రోజు నిర్వహిం చారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన డి ఎ వో శ్రీ.బాబు రావు మాట్లాడుతూ, వ్యవసాయ కళాశాల అశ్వరావుపేట వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతుల ముంగిట్లోకి వచ్చి గత 45 రోజులు గా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వ రావుపేట క్లస్టర్ లో దాదాపు 66 గ్రామాల్లో 66 కార్యక్రమాలను నిర్వ హించి రైతులకు ప్రధాన పంటలైన వరి, పత్తి, మొక్కజొన్న, ఆయిల్ పాము గురించి సాంకేతిక విజ్ఞా నా న్ని మరియు నైపుణ్యాలను తెలి యజేసినందుకు శాస్త్రవేత్తలకు కృ తజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమా న్ని ఉద్దేశిస్తూ రైతు సోదరులు నీటి కుంటలు, ఫారం పాండ్స్ ఉపాధి ప థకంలోని కూలీలను ఉపయోగిం చుకొని ప్రభుత్వం వారు అందిస్తు న్న ఈ సౌకర్యాన్ని ప్రతి ఒక్క రైతు ఉపయోగించుకోవాలని తెలిపారు. రైతు సోదరులు మునగ సాగు వైపు కూడా మక్కువ చూపితే వారికి అ దనపు ఆదాయంతో పాటు మంచి ఆరోగ్యం లభిస్తుందని సూచిం చా రు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశంగురించి కళాశాల అసోసియే ట డీటన్ డా. జె.హేమంత కుమార్ మాట్లాడుతూ రైతు సోదరులు వ్య వసాయంలో వివిధ పంటలు సాగు చేసేటప్పుడు అధిక మోతాదులో యూరియాను వాడరాదని, అవసరానికి మించియూరియా వాడటం వలననేల మరియు నీరు కాలుష్య మే కాకుండా రైతులకు సాగు ఖర్చు ఎక్కువ అవుతుందని, అంతేకాకుం డా వరిలో అగ్గి తెగులు మరియు దోమపోట ఉద్రిక్తత ఎక్కువ ఉంటా యని తెలిపారు. సరైన సమయంలో అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు ను చేసి గులాబీ రంగు పురుగు ని వారించుకోవచ్చునిసాదారణ పద్ధతి కంటే అధిక సాంద్రత పద్దతిలో పత్తి సాగు చేస్తే అధిక దిగుబడి పొందవ చ్చుని తెలిపారుఆ తర్వాత వ్యవసాయంలోసాగునీటిఆదాగురించి పం ట మార్పిడి ఆవశ్యకత గురించి వి వరించారు. అనంతరం ఏడిఏ శ్రీ రవికుమార్ మాట్లాడుతూ వ్యవసా య శాఖ అందించేటువంటి రాయి తీల గురించి తెలిపారు. ఈ కార్యక్ర మంలో చెప్పినటువంటి అంశాలను రైతు సోదరులు అందరూ పాటించాలని కోరారు. రైతుల ముఖ్యంగా వి త్తనాలు కొన్నప్పుడు రసీదులను భ ద్రపరచుకొని కష్టకాలంలో నష్టపరి హారాన్నిపొందే అవకాశం ఉంటుం దని అని చెప్పారుఆ తర్వాత జిల్లా ఉద్యాన అధికారి శ్రీ కిషోర్ మాట్లా డుతూ ఉద్యాన శాక అందించే టు వంటి రాయితీల గురించి వివరిం చారు ఆయిల్ పాము మునగ సా గు మరియు టిష్యూ కల్చర్ అరటి సాగు సంబంధించినరాయితీల గు రించి చెప్పారుఆ తర్వాత వ్యవ సా య కళాశాల మృత్తిక శాస్త్ర విభాగ అధ్యాపకులు డాక్టర్ రాంప్రసాద్ మాట్లాడుతూ భూసార పరీక్ష కోసం మట్టి నమూనా సేకరణ గురించి మరియు భూసార పరీక్ష యొక్క ఆవశ్యకత గురించి వివరించారు. భూసార పరీక్షన అనుసరించి ఎరు వుల యాజమాన్యం చేపట్టడం వల్ల సాగు ఖర్చును తగ్గించుకోవచ్చుని చె ప్పారుఅనంతరం డాక్టర్ మధు సూ దన్ రెడ్డి మాట్లాడుతూ మొక్కజొ న్న లో విత్తనోత్పత్తి గురించి వివరిం చారు. ఆతర్వాత డా శిరీష విస్తరణ విభాగం నుండి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ప్రస్తావించినటువంటి అంశాల గురించి నేర్చుకొని తోటి రై తులతో పంచుకొని రానున్న పంట కాలలో పాటించడం వల్ల రైతులందరూ సుస్థిర వ్యవసాయం చేపట్ట వచ్చని తెలిపారు. డాక్టర్ పి నీలిమ, ఉద్యాన విభాగ శాస్త్రవేత్త మాట్లా డుతూ ఆయిల్ పామ్ లో అంతర పంటల సాగు గురించి వివరించా రు. ములకలపల్లి మండల వ్యవ సా య అధికారి శ్రీ అరుణ్ మాట్లా డు తూ రైతు మిత్రులకు వ్యవసాయ శాఖ అందించేటువంటి రాయితీల గురించి తెలిపారు, మండలంలో రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలు తెలిపారుఈ కార్యక్రమ నిర్వ హణలో స్థానిక వ్యవసాయ విస్త ర ణ అధికారి శ్రీ రమేష్ ఎంతో దోహద పడ్డారు. ఈ కార్యక్రమంలో దాదాపు గా 360 మంది రైతులు, మహిళా రై తులు, వ్యవసాయ కళాశాల విద్యా ర్థులు, వ్యవసాయ కళాశాల బోధన సిబ్బంది, జగన్నాధపురం గ్రామంలో ని పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.

## ఇల్లందు మార్కెట్ కమిటి పాలకవర్గం సమిక్షా సమావేశం



**తొలిసమయం, ఇల్లందు.జూన్, 13.** మార్కెట్ సెక్రెటరి ప్రవేశ పెట్టిన పలు తిర్మానాలకు పాలకవర్గం అమోదం. మార్కెట్ కు అధిక ఆదాయం వచ్చే విధంగా పాలకవర్గం,ఉద్యోగులందరం క్రృషి చెద్దాం ఏ ఎం సి చైర్మెన్ బానోత్ రాంబాబు. ఇల్లందు మార్కెట్ కమిటి కార్యాలయం నందు నేడు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు అధ్యక్షతన పాలకవర్గం సమిక్ష సమావేశం నిర్వహించగా పాలకవర్గం సభ్యులందరు హాజరై సెక్రటరి ప్రవేశ పెట్టిన పలు తిర్మానాలకు సభ్యులందరు ఎకగ్రీవ అమోదం తెలిపారు...

## బొమ్మనపల్లిలో అక్షరాభ్యాస కార్యక్రమం



**తొలిసమయం, ఇల్లందు.జూన్, 13.** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గంలోని టేకులపల్లి మండలం బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఈరోజు అక్షరాభ్యాస కార్యక్రమాలు జరిగాయి. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పొగాకు లక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొని ఒకటో తరగతిలో చేరిన విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. హెచ్ఎం జర్పుల పద్మ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో టీచర్ నీరజ ,విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## గ్రావెల్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన... ఎమ్మెల్యే కోరం



**తొలిసమయం, ఇల్లందు.జూన్, 13.** టేకులపల్లి మండలం, బర్లగూడెం గ్రామపంచాయతీ నందు బర్లగూడెం నుండి మొట్లగూడెం వరకు 10 లక్షల 98వేల రూపాయలతో చేపట్టిన గ్రావెల్ రోడ్డు నిర్మాణ పనులకు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్య అతిథిగా హాజరై రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో నివసించే ప్రజలకు అనుగుణంగా ఉండే విధంగా అంతర్గత రహదారుల నిర్మాణం కోసం,గ్రావెల్,బీ.టీ రోడ్ల నిర్మాణానికి ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు. పూర్తి నాణ్యతతో సకాలంలో రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని గుత్తేదారుకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పీ.ఆర్ ఏ.ఈ నవీన్,బోడు ఎస్.ఐ శ్రీకాంత్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్, క్రాంతు,ప్రవీణ్,అంజి,శేఖర్,రాములు,జగపతి,కిషోర్,ఆరేళ్లకుమార్, రమేష్, రావూరి సతీష్,రేఖా శివాజీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు...

## కరెంట్ షాక్ తో పాడి ఆవు మృతి



**బచ్చన్నపేట జూన్ 13 తొలి సమయం న్యూస్** జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొన్నె గ్రామంలో ఈదురుగాలతో కూడిన వర్ష ప్రభావంతో కరెంటు వైరు తెగి పడడంతో కరెంట్ షాక్ తో గుత్తి ఐలయ్య పాడి అవు మృతి చెందడం జరిగింది మృతి చెందిన ఆవును చూసి బాధ్యత రైతు కన్నీరు మున్నీరయ్యాడు సుమారు ఆవు లక్ష రూపాయల నష్టం జరిగినట్టు రైతు వాపోయాడు రైతు కుటుంబానికి ఆర్థికంగా ప్రజాప్రతినిధులు ప్రభుత్వం ఆదుకోవాలని పత్రికాముఖంగా కోరాడు

## సుప్రీం కోర్టు జడ్జీ పేరు చెప్పి డబ్బులు వసూలు చేస్తున్న సైబర్ నేరగాళ్లు

ఎల్బీనగర్,13 జూన్



వివరాల్లోకి వెళితే ఏకంగా నకిలీ కోర్టు సృష్టించి, వీడియో కాల్ లో నకిలీ జడ్జిని చూపించి రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ వద్ద రూ.కోటి 50 లక్షలు వసూలు చేసిన సైబర్ నేరగాళ్లు. హైదరాబాద్ -వనస్థలిపురంలో నివాసం ఉంటున్న రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ కు, ఒక కేసులో తన పేరు వచ్చిందని, కేసు సుప్రీం కోర్టు జడ్జి స్వయంగా విచారిస్తున్నారని సందేశమిచ్చిన సైబర్ నేరగాళ్లు. జడ్జీ నుండి వీడియో కాల్ వస్తుందని, మర్యాదగా వ్యవహరించాలని సూచించిన సైబర్ నేరగాళ్లు.కొద్దిసేపటికి జడ్జీ నుండి వీడియో కాల్ రావడంతో మర్యాద పూర్వకంగా మాట్లాడిన రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్.తన పేరు ఒక పెద్ద కేసులో ఉందని, అరెస్టు చేయాల్సి వస్తుందని ఇంజనీర్ ను బెదిరించిన నకిలీ జడ్జీ.కేసు విషయంలో సుప్రీం కోర్టుకు డబ్బులు చెల్లించాల్సి ఉంటుందని, కేసు ముగిసాక తిరిగి తన అకౌంట్లో పడిపోతా యని చెప్పడంతో,రూ. 1 కోటి 50 లక్షలు డిపాజిట్ చేసిన మాజీ ఇంజ నీర్. ఎన్ని రోజులు గడిచినా డబ్బులు వెనక్కి రాకపోవడంతో, మోసపో యానని గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేసిన రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్.

## ఎంఐఎం ఎమ్మెల్యేపై తిరగబడి దాడి చేసిన స్థానికులు

ఎల్బీనగర్,13 జూన్



నాలా సమస్య పరిష్కరిస్తానంటూ కాలయాపన చేస్తున్నాడని ఎమ్మెల్యేను నిలదీసి, అడ్డొచ్చిన ఎమ్మెల్యే అనుచరులను చితకబాదిన స్థానికులు. హైదరాబాద్ - యాకుత్‌పుర పరిధిలో నాలా సమస్యను పరిష్కరించాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదని నాంపల్లి ఎంఐఎం ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్‌ను నిలదీసిన స్థానికులు. వానాకాలం వచ్చినా కూడా నాలా పనులు చేయడంలేదని, ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసిన స్థానికులు.వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన ఎమ్మెల్యే అనుచరులను చితక బాదిన స్థానికులు.

## ఘనంగా యువజన కాంగ్రెస్ నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ నరేందర్ జన్మదిన వేడుకలు

### నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ



బయ్యారం, జూన్ 13.

బయ్యారం మండలానికి చెందిన ఇల్లందు నియోజక వర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకుపల్లి నరేందర్ జన్మదినాన్ని పురస్కరించుకుని బయ్యారం మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు మండ నాగరాజు, చెరుకుపల్లి నాగమణి - నర్సయ్య దంపతుల ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు చెందిన మీసాల బుజ్జి గౌరమ్మ,బాల్యం చంద్రమ్మ,బచ్చలి సునీత,పొదిల్ల మానస లకు నిత్యావసర సరుకులతో పాటు,25 కేజీల రైస్, కూరగాయలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి- కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ యువజన కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటపతి,బరిగెల ఉపేందర్,అలెక్స్, ప్రశాంత్,నాగరాజు,అనిల్, రాకేష్,అశోక్,గోపి, గణేష్, ముని, నవీన్,గణేష్,నవీన్,అఖిల్,సందీప్, సాయి కుమార్,నవీన్, కృష్ణ, గణేష్, చంటి,సాయి,ప్రనీష్,మున్నా తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

### వ్యవసాయ అధికారి రాంజీ, ఎస్ఐ తిరుపతి

**బయ్యారం 13 :** ప్రభుత్వ నియమ నిబంధనలు పాటిస్తు ఎరువుల దుకాణాలు నిర్వహించుకోవాలని, నిబంధ నలు అతిక్రమిస్తే కఠినచర్యలు తీసుకుంటా మని మండల వ్యవసాయ అధికారి రాంజీ హెచ్చరించారు.శుక్రవారం మండల వ్యవసాయ అధికారి రాంజీ, ఎస్సై తిరుపతితో కలిసి కొత్త పేట-గంధంపల్లి గ్రోమోర్, శ్రీ దివ్య విత్తన,ఫెర్టిలైజర్స్ దుకాణాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టాక్ రిజిష్టర్లను, ఇన్వాయిస్లు, రిజిస్ట్రేషన్ పత్రాలను, లైసెన్స్ పత్రాలను, స్టాక్ వివరాలను, స్టాక్ బోర్డు, గోదాంలను క్షుణ్ణంగా తనిఖీ చేసి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రభుత్వ అనుమతి లేని బిటి3 ప్రతిరకం విత్తనాలను షాపులో నిల్వచూపిన, రైతులకు అమ్మచూపిన కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు విత్తనాలు అమ్మితే బిల్లు తప్పనిసరిగా ఇవ్వాలని బిల్లుపై రైతు సంతకం తప్పనిసరి అని, స్టాక్ బోర్డ్ రైతుకు కనిపించే విధంగా షాపులో అమర్చాలని, స్టాక్ బోర్డుపై ఉన్న స్టాక్ రిజిష్టర్ లో సరిపడేలా ఉండాలన్నారు.



# ఛీ.. ఛీ బ్యూరోక్రాట్స్

- కెసిఆర్ బాపూ పై కొందరి ప్రేమ అపురూపం -మతలబు ఏమిటో!
- కాళేశ్వరం ప్రాజెక్టులో పని చేసిన సామాన్య ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నూనె శ్రీధర్ ఇంట్లో ఏసీబీ సోదాలు
- భారీగా దొరికిన బంగారం, ప్లాటినం ఆభరణాలు 19 ఓపెన్ ప్లాట్స్
- 16ఎకురాల వ్యవసాయ భూమి, అనేకమైన కమర్షియల్ బిల్డింగులు
- కాళేశ్వరం అవినీతి, ఇ-కార్ రేస్, మిషన్ భగీరద,ఫోన్ ట్యాపింగ్, అవినీతి ప్రక్షాలన వైపు ప్రభుత్వ అడుగులు
- సుద్దపూస అనిచెబితే వాస్తవం దాగుద్దా! - చట్టం తనపని తాను చేస్తోంది
- దేశం లో అవినీతి స్కాం జైలుకు పోయినోళ్లతో కెసిఆర్ ఫ్యామిలీని పోలిస్తే వాళ్ళు ఆణువంత కూడా కాదు
- జనం ఫాలోయింగ్ ఒక ప్రాపగండా కోసమే అంటున్న విశ్లేషకులు





"ఆ చల్లని సముద్ర గర్భం దాగిన బడ బానలమేంతో ఆ నల్లని ఆకాశంలో కానరాని భాస్కరులు ఎందరో! భూగోళం పుట్టుక కోసం రాలిన సుర గోళా లెన్నో,ఒకరాజును గెలిపించుట కై రాలిన నరకంఠాలెన్నో... దాశరథి గీతం దాని ప్రశస్త్యం దాని అర్ధాన్ని తెలుసుకున్నప్పుడు ఆరు దశాబ్దాలుగా సాగిన తెలంగాణ ఉద్యమము, తొలి దశ తెలంగాణ ఉద్యమం లో నేల రాలిన 360మంది అమరవీరులు మలిదశ ఉద్యమం లో ఆత్మ బలిదానాలు,ఉరి తాళ్లకు వేలాడి, రైళ్లకు ఎదురుపోయి, పురుగులమందు, మంటల్లో మాడిపోయి సుమారు 14వందలమంది అమరులు అయ్యారు అనన్య త్యాగాల నుండి వచ్చిన ప్రత్యేక రాష్ట్ర పరిపాలన లో మొదటి ముఖ్యమంత్రి కెసిఆర్ (రాజు), ఆయనను గెలిపించిన ఉద్యమశ్రేణులు, ఉద్యమ అనుచరులు, బుద్ధి జీవులు విశ్లేషకులను ఒక్కొక్కరిని దులిపేసుకున్నారు, పదేళ్లగా తాం అంటే తందానా అనే నాయకులు, జనాన్ని కూడ గట్టి స్వరాష్ట్ర పాలన మొత్తం సర్వం మాయ, సకలంమాయ మాహానగరం లో మాయగాడిలా అన్ని వ్యవస్థ లను భ్రష్టు పట్టించి 7లక్షల కోట్లు అప్పుల కుప్పను చేసాడు, కాలేశ్వరం అవినీతి విచారణ ఘోష్ కమిషన్ ముందుకు రావడానికి. తెలంగాణ నాలుమూలల నుండి జనాన్ని తోలుకొనిరావడం, జయ జయహో ఆదినాయకా! నినాదాల నడుమ ఘోష్ కమిషన్ ముందు సినిమాను చూసిన విశ్లేషకులు పరిశీలకులు నివ్వెర పోయారని, విమర్శలు వెళ్ళు వెత్తాయి కెసిఆర్ అండ్ ఫ్యామిలీ ఎన్ని ప్రయత్నాలు చేసిన పరిణామాన్ని, వాస్తవాన్ని బంధించలేరు. కనుక ప్రభుత్వం నిజాలు నెగ్గు తేల్చే ప్రయత్నంలో ముందడుగు వేస్తేనే దాని భవిష్యత్తు నల్లేరు నడకే. అనే టాక్ నడుస్తోంది"

**తొలి సమయం ప్రధాన ప్రతినిధి మహబూబాబాద్ జూన్ 13 :** కాలేశ్వరం అవినీతి కుంభకోణం,ఇ- కార్ రేస్ మిషన్ భగీరథ, ధరణి పేరున జరిగిన భూమాయ, మాయమైన దేవాదాయ భూములు, అవినీతిపీకలదాకా కూరుకుపోయిన బ్యూరోక్రాట్స్ వ్యవస్థ ఒక్కటిగా బయట పడుతున్నాయా! కెసిఆర్ పరిపాలనలో జరిగిన అవినీతి శాకోప శాఖలను రేవంత్ రెడ్డి ప్రభుత్వము ఒక్కొక్క శాఖను చీల్చి చీల్చి బహిర్గతం చేస్తుందా! అందులో భాగంగానే కాలేశ్వరం ప్రాజెక్టులో పని చేసిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల ఇండ్ల పై ఏసీబీ దాడులు చేయగా కుప్పలు కుప్పలుగా అక్రమ డబ్బులు నిలువలు బయటపడుతున్నాయా! ఘోష్ కమిషన్ నివేదిక రాకముందే కెసిఆర్ నోట తప్పును ఒప్పుకునే విదంగా సీఎం రేవంత్ రెడ్డి కెసిఆర్ కోసం బోన్ పెట్టాడా! ఆ బోన్ లో కెసిఆర్ పడబోతున్నాడా అంటే జరిగే పరిణామాలను గమనిస్తే నిజమే అనే సమాధానాలు వస్తున్నాయి గత పది ఏళ్ల పరిపాలనలో బ్యూరోక్రాట్స్ లోని అనేకమంది కెసిఆర్ అవినీతి కంపును అంటించుకున్నారు అని తెలుస్తోంది, ముత్తి పెళ్లి ఎంకి సావుకొచ్చినట్లు కెసిఆర్ అవినీతి పద్మవ్యూహంలో ఇరుక్కు పోయిన బ్యూరోక్రాట్స్ ఒక్కొక్కరుగా వెలుగులోకి వస్తున్నారు. ఒకపక్క అశేషమైన జన ప్రభంజనం మధ్యన జయ జయ నినాదాల హోరులో అది నాయక జయహే అనే నినాదాల మధ్యన కెసిఆర్ చేతికి రంగు గుడ్డ కట్టించుకుని యుద్ధభూమికి వీరుడు వచ్చినట్లు గా కాలేశ్వరం ప్రాజెక్టు అవినీతి విచారణ ఘోష్ కమిషన్ ముందుకు హాజరు అయ్యారు, పెద్ద జోక్ ను తలపించింది అదే రోజున కాలేశ్వరం ప్రాజెక్టులో పని చేసిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇంట్లో ఏసీబీ జాడులు జరిగాయి, విస్తుపోయే అవినీతి డబ్బుల కుప్పలు, బంగారం ప్లాటినం ఆభరణాలు, విలువైన 19 ఓపెన్ ప్లాట్స్ పత్రాలు. పెద్ద పెద్ద హోటల్స్ లో పెట్టుబడులు, వరంగల్ హైదరాబాద్ కరీంనగర్ లో కమర్షియల్ బిల్డింగులు వె రసి మొత్తంగా ఆయన ఆస్తులు 100 కోట్లు ఉన్నట్లుగా ఏసీబీ అధికారుల అంచనా.. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల నెలసరి జీతము సుమారు లక్ష రూపాయలు ఉన్నప్పటికీ సంవత్సర ఆదాయం సుమారు 15 లక్షల సంపాదన ఉంటుంది. కుటుంబ మెయింటెనెన్స్ కు ఫోను ఏ పది లక్షలు మిగిలివచ్చు కాని 100 కోట్ల ఆస్తులు ఎక్కడ నుంచి వచ్చాయి అనే ఏసీబీ అధికారుల ప్రశ్నలకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు నూనె శ్రీధర్ ఉక్కిరిబిక్కిరి అయినట్లు తెలుస్తోంది.. కాలేశ్వరం ప్రాజెక్టు కాంట్రాక్టర్ల నుండి వసూలు చేసినట్లుగా, ఏసీబీ అధికారులకు తెలియజేసినట్లుగా వార్తలు వస్తున్నాయి. మొత్తంగా కాలేశ్వరం ప్రాజెక్టు లక్ష కోట్ల అవినీతి గజ్జిని అంటించుకున్న వారు భవిష్యత్తులో ఒక్కొక్కరుగా బయటకు రావలసిన పరిస్థితిని కల్పిస్తూ ప్రభుత్వము వ్యూహాత్మకంగా అడుగులు వేస్తూ ఉందని నూనె శ్రీధర్ అవినీతి విస్ఫోటనం ద్వారా తెలుస్తోంది, కాలేశ్వరం ప్రాజెక్టు పేరున తెచ్చిన అప్పులు సద్వినియోగము కాకపోగా రాజులసొమ్ము రాళ్లపాలు అన్నట్లు. పొత్తుల సొమ్ము పోలిగిలిగో అనే సామెత లాగా కెసిఆర్ వ్యవహారం అంతా వెలుగు చూడక తప్పదు అని తెలంగాణ సమాజంలో బలమైన టాక్ నడుస్తోంది వేచి చూద్దాం కెసిఆర్ అండ్ ఫ్యామిలీ రాజకీయ భవిష్యత్తు



TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101